# ది గర్ల్

◆ సి. రవీంద్రనాథ్ ◆

## ఆ ఆఫీసు ముందు వున్న బోర్డులో తళతళ మెరుస్తున్న అక్షరాలు రాబిన్స్ అండ్ హార్ట్లీ, బ్రోకర్స్ అని చెపుతున్నాయి.

అప్పటికి సమయం అయిదు గంటలయింది. ఆఫీస్టాఫంతా వెళ్లిపోయారు.

రాబిన్స్ మాత్రం తన ఎయిర్ కండిషన్డ్ ఛాంబర్‌లో కూర్చొని వున్నాడు. రాబిన్స్‌కి సుమారు యాభై సంవత్సరాలుంటాయి. బాగా లావుగా వుంటాడు. వేసుకొన్న సూటులోంచి పొట్ట తన్నుకొస్తున్నట్టుగా కనిపిస్తుంది. అంతా వెళ్లిపోయినా, రాబిన్స్ సెక్రటరీ మాత్రం వెయిట్ చేస్తూనే వుంది. సెక్రటరీ లోపలకొచ్చి చెప్పింది. "సార్ మీకోసం ఎవరో డిటెక్టివట వచ్చారు"

"పంపించు" అన్నాడు రాబిన్స్. వ్యాపార పరంగా పట్టణంలో వున్నా రాబిన్స్ వుండేది మాత్రం పల్లెటూర్లో.

సన్నగా పొడుగ్గా వున్నా ఒక వ్యక్తి లోపలికొచ్చి రాబిన్స్‌కి విష్ చేసి అతనెదురుగావున్నా కుర్చీలో కూర్చొన్నాడు.

చెప్పమన్నట్టుగా చూసాడు వచ్చిన వ్యక్తి వైపు రాబిన్స్.

"ఆ అమ్మాయి ఎక్కడ వుందో నేను కనుక్కొన్నాను" విజయగర్వంతో చెప్పాడు డిటెక్టివ్.

రాబిన్స్ కాసేపు అతనివంక తీక్షణంగా చూసాడు. ఆ తర్వాత గోడ గడియారం కేసి చూసాడు.

రాబిన్స్ యేమీ మాట్లాడకపోవడంతో డిటెక్టివ్ కోటు జేబులోంచి ఓ చిన్న కాగితాన్ని తీసి రాబిన్స్ ముందు టేబిల్ మీద వుంచుతూ చెప్పాడు- "ఆమె ఎక్కడ వుందో తెలుసుకున్నాను ఇది ఆమె అడ్రసు.

రాబిన్స్ డిటెక్టివ్ అందించిన కాగితాన్ని చేతిలోకి తీసుకుని చూసాడు. వివి యక్నే యర్లింగ్‌టన్, నెంబర్ మూడు వందల సలభై ఒకటి, ఈస్ట్ ఫిఫ్త్ స్ట్రీట్, కేరాఫ్ మిసెస్ మెక్‌కోబస్ అని వుందా కాగితంలో.

తిరిగి చెప్పసాగాడు డిటెక్టివ్. 'ఆ అమ్మాయి ఆ ఇంట్లోకి మారి మూడు వారాలు అవుతుంది. మిస్టర్ రాబిన్స్! ఆ అమ్మాయిని అనుసరించి ఆమె అనుపానులు కనిపెట్టడం ' యెవరితో తిరుగుతోంది తెలుసుకోవడం చేయమంటే ఆమెకు ఎంత మాత్రం అనుమానం రాకుండా చేస్తాను. ఈ పని నేను చేసినంత సమర్ధ వంతంగా యెవ్వరు చేయలేదు. ఈ పని చేసేందుకు నేను రోజుకి ఏడు డాలర్లకన్నా ఎక్కువ తీసుకోను. ఆమెను గురించిన వివరాలన్నీ రోజు సాయంత్రం మీకు టైపు రిటెన్ రిపోర్టు అందుతుంది. ఇంకా ఏదో చెప్పబోయాడు డిటెక్టివ్.

అతని మాటలకు అడ్డు వస్తూ అన్నాడు రాబిన్స్-

"అవసరం లేదు మీరనుకొన్నట్లుగా ఆమెను నేను అనుమానించట్లేదు. నాకు ఆ అమ్మాయి అడ్రసు కావాలి. అందుకే మిమ్మల్ని వినియోగించాను. దీనికి నేనెంత పే చెయ్యాలి?"

● ● ●

**అతను మంచివాడు కాదు. పెద్ద మనిషి అంతకన్నా కాదు.**

● ● ●

"ఒక్క రోజు పనీకదా పది డాలర్లు ఇస్తే, చాలు" చెప్పాడు డిటెక్టివ్.

హార్ట్లీ రెండు పదిడాలర్ల నోట్లను తీసి డిటెక్టివ్‌కి అందించాడు. డిటెక్టివ్ ఇంకేదీ చెప్పబోయేంతలోగా "మళ్లీ కలుద్దాం" అంటూ లేచి నిలబడ్డాడు రాబిన్స్.

డిటెక్టివ్ వెళ్లిపోయిన తర్వాత రాబిన్స్ ఆఫీసు వదిలి బయటకి వచ్చాడు. కారు వదలేసి ట్రామ్‌కే కారు ఎక్కాడు. గమ్యం చేరకముందే దిగాడు. అక్కడ నుంచి ఓ టాక్సీ తీసుకొని పదిహేను నిముషాలు ప్రయాణించి మురికివాడకి అటూ ఇటూగా వున్న ఓ పేటను చేరుకొన్నాడు. ఆ పేట వూరికి చాలా దూరంగా వుంది. టాక్సీని పంపించి హార్ట్లీ నడవసాగాడు.

నడుస్తూ మధ్య మధ్యన కోటు జేబులోంచి డిటెక్టివ్ ఇచ్చిన కాగితాన్ని తీసుకొని చూస్తూ తనకు కావలసిన ఇంటి కోసం వెతకసాగాడు.

మెక్‌కామర్ అని బోర్డు వున్న ఇంటి ముందు ఆగాడు రాబిన్స్. చేతిలో కాగితంలో వున్న అడ్రసును ఆ ఇంటి అడ్రసుతో పోల్చి చూసాడు. సంతృప్తిగా తలాడిస్తూ కాలింగ్ బెల్ మోగించాడు. తలుపు తెరిచిన వ్యక్తికి చెప్పాడు "విలియన్న కావాలి" అని

మేడమీద వుంది వెళ్లండి చెప్పాడా వ్యక్తి.

రాబిన్స్ హాలులో ఎదురుగా వున్న మెట్లు ఎక్కి మేడమీదికి వెళ్లాడు.

ముదురు నీలిరంగు షర్టు ధరించి వుంది విలియన్నా. రాబిన్స్ రాకను గమనించి తలెత్తి చూసింది. చిరునవ్వు నవ్వింది.

విలియన్నా పిలిచాడు రాబిన్స్.

విలియన్నా అతడి వంక ప్రశ్నార్థకంగా చూసింది.

విలియన్నా నేను రాసిన పుత్తరానికి నువ్వు

సమాధానం ఇవ్వలేదు. పైగా ఇల్లు కూడా మార్చివేశావు. నీ అడ్రను వెతికిపట్టుకోవటానికి ఓ డిటెక్టివ్‌ని నియమించాల్సి వచ్చింది. నీ కోసం ఎంతగానో ఎదురు తెన్నులు చూస్తున్న నన్నెందుకు నిరాశ పరుస్తున్నావో అర్థం కావటంలేదు. బాధగా చెప్పాడు హార్డ్లీ.

"మిస్టర్ హార్డ్లీ నీ వుత్తరానికి యేమని సమాధానం ఇవ్వాలో అర్థం కాలెదు. నీకు యేమి చెప్పాలో అంతకన్నా అర్థం కాలేదు. కొన్నిసార్లు నీ దగ్గరకి వచ్చేయాలనిపిస్తుంది. మరికొన్నిసార్లు వద్దనిపిస్తుంది. నేను పట్టణాలలో పుట్టిపెరిగినదాన్ని. మీరు పల్లెటూర్లో నివసించే వ్యక్తి. పల్లెటూరి వాతావరణానికి అనుగుణంగా నన్ను నేను మలచుకో గలనా లేదాయని సందేహంగా వుంది" చెప్పింది వినియన్నా.

రాబిన్స్ చిరునవ్వు నవ్వాడు. "మైడియర్ గర్ల్ నీకు ఇంతకుముందే చెప్పాను. పల్లెటూరైనా అక్కడ నీకు కావాల్సిన వసతి సౌకర్యాలన్ని కల్పిస్తాను నువ్వు యెపుడు కావాలంటె అప్పుడు పట్టణం రావచ్చు. విలియన్నా నన్ను నమ్ము" అన్నాడు రాబిన్స్.

రాబిన్స్ బాధను అర్థం చేసుకొంది విలియన్నా.

మిస్టర్ రాబిన్స్ మీ మంచితనాన్ని గురించి నాకెలాంటి సందేహము లేదు. ఇప్పటి వరకు నేను చూసిన వ్యక్తులందరిలోను పరమ దయార్ద్రహృదయము కలవ్యక్తి మీరు. నేను మాంట్ ఓమరీస్ దగ్గర వుండగా నీ గురించి అన్ని వివరాలు తెలుసుకున్నాను.

"మాంటు ఓమరీస్ నాకు గుర్తుంది. ఆరోజు సాయంత్రం మాంటు ఓమరీస్ ఇంట్లో తొలిసారిగా నిన్ను చూసాను. నువ్వు నాకు కావాలి నాతో వచ్చి తీరాలి. విలియన్నా నాతో వచ్చినందుకు జీవితంలో నువ్వు యేనాడు బాధపడే పరిస్థితి రాదని మాత్రం హామీ ఇవ్వగలను" చెప్పాడు రాబిన్స్.

"టీన్ సెడ్ కూడా నన్ను రమ్మని పిలిచాడు. అయితే అతనికి మాత్రం నేను యెలాంటి ప్రామిస్ చేయలేదు. చెప్పింది" విలియన్నా.

'రెఫర్డు టౌన్ సెండ్?' కళ్ళు పెద్దవి చేస్తూ ఆశ్చర్యంగా అడిగాడు రాబిన్స్.

అవునన్నట్టుగా తలవూపింది విలియన్నా. అతను మంచివాడు కాడు. పెద్ద మనిషి అంతకన్నా కాడు. నీ కోసం ఒకసారి అతనితో ఘర్షణ పడ్డాను కూడా..." రాబిన్స్ ఇంకా ఏదో చెప్పబోయేంతలోగా కింద టాక్సీ ఆగిన శబ్దమైంది.

'రెఫర్డ్ టౌన్‌సెండ్ వచ్చినట్టున్నాడు' చెప్పింది విలియన్నా.

రాబిన్స్ హడావుడిగా మెట్లు దిగి కింద హాలులోకి వచ్చాడు. లోపలికి వస్తున్న రెఫర్డ్ టౌన్‌సెండ్ రాబిన్స్‌ని చూసి గతుక్కుమని అక్కడే ఆగిపోయాడు.

నీకిక్కడేమి పని టౌన్స్ సెండ్ వైపు కోపంగా చూస్తూ అడిగాడు రాబిన్స్.

టౌన్ సెండ్‌కి యేమి చెప్పాలో తెలియలేదు. ఏదో చెప్పబోయి మానేసి నీళ్లు నమలసాగాడు.

విలియన్నా కోసం నువ్వు చేస్తున్న ప్రయత్నాలేవీ ఫలించవు. ఆమె నాతో వస్తుంది, నీతో రాదు. మర్యాదగా ఇక్కడ్నుంచి వెళ్లిపో. లేదా దేహశుద్ధి తప్పదు" పిడికిలి బిగించి



ఒకడుగు ముందుకు వేస్తూ చెప్పాడు రాబిన్స్.

టౌన్ సెండ్ ఏదో వాదించబోయాడు. రాబిన్స్‌కి కోసం తారస్థాయిలో వచ్చింది. రెండడుగులు ముందుకేసి పిడికిలి బిగించి టౌన్ సెండ్ ముక్కు మీద బలంగా గుద్దాడు. ఆ దెబ్బకు టౌన్ సెండ్ అల్లంత దూరం ఎగిరిపడ్డాడు. టౌన్ సెండ్ ఎదురు తిరిగితే అతన్ని చిత్తుగా తన్నడానికి సిద్ధంగా వున్నాడు రాబిన్స్. టౌన్‌సెండ్ అతనూహించినట్టుగా ఎదురుతిరిగలేదు. కిందపడ్డ టోపీని తీసుకొని ఏదో గొణుక్కుంటూ బయటకు వెళ్లిపోయాడు. రాబిన్స్ మెట్లు ఎక్కి తిరిగి బాల్కనీలోకి వచ్చాడు. అతనివైపు ప్రశ్నార్థకంగా చూసింది విలియన్నా. రాబిన్స్ నవ్వుతూ చెప్పాడు. "టౌన్ సెండ్‌ని ఘనంగా సత్కరించి పంపించాను."

ఏమి జరిగి వుంటుందో వూహించిన విలియన్నా చిరునవ్వు నవ్వింది.

"విలియన్నా నా ప్రశ్నకు సమాధానం చెప్పలేదు" అడిగాడు రాబిన్స్.

"మిస్టర్ రాబిన్స్ హెలోయీస్ మీ ఇంట్లో వుండగా నేను వస్తానని మీరు ఎలా అనుకొన్నారు" సూటిగా ప్రశ్నించింది విలియన్నా. "నువ్వు వస్తానంటే హెలోయీస్‌ని వెంటనే పంపించేస్తాను. దానివల్ల నా జీవితం రోజు రోజుకి నరకమవుతోంది. మనశ్శాంతి లేకుండా పోతోంది. విలియన్నా నువ్వు చెప్పింది నిజమే. నేను ఇంటికి వెళ్లగానే హెలోయీస్‌ని బయటికి గెంటేస్తాను"

హెలోయీస్‌ని ఎపుడు పంపించేస్తారు ప్రశ్నించింది విలియన్నా.

ఇంటికి వెళ్లగానే... ఈరోజు రాత్రే పంపేస్తాను. దృఢనిశ్చయంతో చెప్పాడు రాబిన్స్.

రాబిన్స్ కళ్లలోనే సూటిగా చూస్తూ చెప్పింది విలియన్నా. "మీరు చెప్పినట్టుగా హెలోయీస్‌ని ఈరోజు రాత్రి పంపినట్లయితే రేపు ఉదయం నేను మీ దగ్గరకి వస్తాను"

విలియన్నా మాటలు రాబిన్స్ మనస్సుకు ఎంతో ఆనందాన్ని కలిగించాయి. ఎగిరిగంతేయాలనిపించింది. తాను చాలా పెద్ద మనిషిని కాబట్టి అలా చేయడం అంత బాగుండదని వూరుకున్నాడు రాబిన్స్.

★ ★ ★

రాబిన్స్ హడావుడిగా ఇంట్లోకి ప్రవేశించాడు. రాబిన్స్ భార్యతోపాటు అత్తగారు కూడా కూర్చొనివుంది సోఫాలో. రాబిన్స్ భార్య చెవిలో రహస్యంగా చెప్పాడు" విలియన్నా మనింటికి రావడానికి ఒవ్పుకుంది.

"నిజంగా ఒవ్పుకుందా" ఆశ్చర్యంగా అడిగింది రాబిన్స్ భార్య. అవునన్నట్టుగా తలవూపాడు రాబిన్స్. రాబిన్స్ భార్య ఎగిరి గంతేసినంతపని చేసింది. తల్లివైపు తిరిగి చెప్పింది. "మమ్మీ విలియన్నా మనింట్లో వంట చేయడానికి ఒవ్పుకుందట. విలియన్నా చాలా మంచి మనిషి వంట అద్భుతంగా చేస్తుంది. మాంటీ ఓమరీస్ ఇంట్లో దాదాపు సంవత్సరం పనిచేసింది.

భార్య మాటలకు అడ్డు వస్తూ అడిగాడు రాబిన్స్ "హెలోయీస్ యెక్కడ" అని.

"చిత్తుగా తాగి వంటింట్లో పడుకుంది. ఇంతవరకూ పొయ్యికూడా వెలిగించలేదు" చెప్పింది రాబిన్స్ భార్య.

రాబిన్స్ కోపంగా లేచాడు "విలియన్నా వస్తోంది. ఇంక హెలోయీస్‌తో మనకి అవసరం ఏముంది. వంట చేయకుండా రోజు తాగి నానా న్యూసెన్స్ చేస్తోంది. దాన్నిప్పుడే మెడపట్టి బయటకు గెంటుతాను" అంటూ పెద్దగా అడుగులువేస్తూ వంటింటివైపు నడిచాడు రాబిన్స్. ●

ఆయన శైలివేరు! ఆయన కథచెప్పే విధానంలోని ప్రత్యేకతే వేరు!
అక్షరం అక్షరంలోను ప్రత్యేకతను సంతరించుకున్న
ప్రముఖ రచయిత ఆయన.
ఆయన అందించే సంచలనాత్మక సీరియల్
'డేంజరస్ గేమ్'
త్వరలో ప్రారంభం!
రచయిత ఎవరో మీ ఊహకు వదిలేస్తున్నాం.